జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 4 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9

## జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన

### కమీషనర్ తో పాటు తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐ.పి.ఎస్. వసుంధర యాదవ్



**జమ్మికుంట, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** కరీంనగర్ కమీషనరేట్ పరిధి లోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో

మిగతా 2 లో...




## సంవత్సర కాలంలో ...
# ఎంతో అభివృద్ధి చేశాం

### నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
### రాష్ట్రంలో వీధి వ్యాపారులపై విధిస్తున్న పన్ను ఎత్తివేయాలి
### జగిత్యాలలో 28 ఏళ్ల క్రితమే వీధి వ్యాపారులపై మున్సిపల్ పన్ను ఎత్తివేసాం
### రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దీనిపై దృష్టి పెట్టి అమలు చేయాలి
### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రాష్ట్రంలో వీధి వ్యాపారుల పై మున్సిపల్ విధిస్తున్న పన్ను ఎత్తివేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మంగళవారం టిపిసిసి కన్వీనర్ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలలో అర్బన్ డే అంటేనే పట్టణ ప్రాంతాలు మున్సిపాలిటీలు ఎంతో అభివృద్ధి జరిగాయి. అర్బన్ డే పురస్కరించుకుని జగిత్యాల పట్టణానికి ఉన్న ప్రత్యేకత ఉన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పట్టణ మున్సిపాలిటీ హౌస్ ట్యాక్స్ కమర్షియల్ ట్యాక్స్ మున్సిపల్ పన్ను విధానం అమలు చేయడం జరుగుతుందో దినసరి ఉపాధి పొందేటు వంటి వీధి వ్యాపారులు ఉదాహరణకు తోపుడు బండ్లు కూరగాయల వ్యాపారులు చేపల మార్కెట్ పానిపూరి బండ్లు పూల వ్యాపారస్తులు బజ్జి బండి కొబ్బరి బోండా టీ స్టాల్స్ పాన్ షాప్స్ అంగడి బట్టల వర్తక వ్యాపారస్తులు ఇలా జగిత్యాల పట్టణంలో అత్యంత నిరుపేదలు అయిన వ్యాపారస్తులు మున్సిపల్ నిర్వహణలో ఉన్నటువంటివి పట్టణాలలో వేలసంఖ్యలో గమనిస్తున్నాం అన్నారు. జగిత్యాల లో ఒక 3,000 మంది తై బజార్ అంగడి చిట్టి అవరేజ్ సంవత్సరానికి లక్ష రూపాయలు రోడ్ పై దినసరి ఉపాధి పొందేటువంటి నిరుపేద వర్గాలు వారికి తెలియకుండానే సంవత్సరానికి లక్ష రూపాయలు భారం పడుతుంది అన్నారు . రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీ ఈ పన్ను వసూల్ చేస్తుంది. కేవలం జగిత్యాల ఒక మున్సిపాలిటీ లోనే అంగడి చిట్టి పన్ను వసూలు లేదు. 1996 ఉప ఎన్నికలలో

మిగతా 2 లో...



## ఈ ఉద్యోగం ఉండాలంటే... నా కారు కడగాల్సిందే...

– తహసిల్దార్ సిబ్బందికి హుకుం జారీ
– ఎదిరించలేక కారు శుభ్రం చేస్తున్న సిబ్బంది

**సైదాపూర్, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**

**కిందిస్థాయి సిబ్బంది అంటేనే చిన్న చూపా... లేదంటే అధికారం చలాయించాలని కుతుహలమో అర్థం కావడం లేదు. కానీ కిందిస్థాయి సిబ్బంది పై ఈ అధికారి చర్యలు పరాకాష్టకు చేరాయి. రోజురోజుకు మితిమీరుతున్న అధికారి చర్యలపై ప్రత్యేక కథనం.**

సైదాపూర్ మండల తహసిల్దార్ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కిందిస్థాయి సిబ్బందితో తన కారు శుభ్రం చేయించుకుంటున్నారు. అధికారులు ఏ పని చెప్తే ఆ పని చేయకపోతే ఉద్యోగాలు ఊడిపోతాయని తప్పక కిందిస్థాయి సిబ్బంది వారి మాటే వేదంగా భావిస్తూ చెప్పిన పనిని తూచా తప్పకుండా చేస్తున్నారు. సిబ్బంది చేత కారు శుభ్రం చేయించుకున్న అధికారి తీరు పట్ల మండల ప్రజలు మండిపడుతున్నారు. కిందిస్థాయి సిబ్బందిని వేధిస్తున్న ఆ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఆ అధికారి పై ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయని, అయినప్పటికీ అధికారి తన తీరు మార్చుకోవడం లేదు. సైదాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గోనెల కొమురయ్య అనే కిందిస్థాయి ఉద్యోగితో తహసిల్దార్ తన కారు శుభ్రం చేయించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు
# పటిష్ట బందోబస్తు

### రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



**రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి గ్రూప్–4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేతతో పాటు పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున పటిష్ట

మిగతా 2 లో...

## చొప్పదండి నియోజకవర్గాన్ని
# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం
### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



2 లో...

# చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**

ఎమ్మెల్యేగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయనున్న ఓటీలకు గతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని,సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ల గా ఓటీల నిర్మాణం ప్రారంభించాలని అధికారులనుఆదేశించారన్నారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని ఓటీల నిర్మాణం పూర్తయితే చొప్పదండి నియోజకవర్గం లో సాగునీటి సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ,బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్, చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్ ,ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ, దొంగ ఆనంద రెడ్డి, వన్నెల రమణారెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రుద్ర మల్లేశం, తోట మల్లారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, తోట కరుణాకర్, వేముల భాస్కర్, తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పటిష్ట బందోబస్తు



(మొదటి పేజీ తరువాయి...)

బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పి లు –07, అదనపు ఎస్పీ లు – 03, డి.ఎస్.పి ఏసిపి లు – 15, సిఐ లు –.48, SI లు ––124, మహిళా ఎస్ఐ లు ––15, ఏ ఎస్ఐ హెచ్ సి లు –316., కానిస్టేబుల్ లు – 846, హెచ్ జి లు – 384 మంది, క్యూ ఆర్టి మెంబెర్స్ ––70, స్పెషల్ పార్టీ లు –10 పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాలు, రుఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డి.ఎస్.పి /ఏసిపి లు ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికేటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి భాస్కర్, కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ.రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐలు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశాం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి అయినప్పటికీ జగిత్యాల ప్రాంతం అంత అండగా నిలబడి ఉప ఎన్నికలలో అత్యంత మెజార్టీతో గెలవడానికి తోడ్పడ్డారు అన్నారు. 1996లో నాకున్న ఆలోచన పరిజ్ఞానంతో ఆలోచించి జగిత్యాల ప్రజలకు ఏదైనా చేయాలని మున్సిపల్ చట్టంలో వీధి వ్యాపారులు మున్సిపల్ మార్కెట్లలో తై బజార్ అంగడి చిట్టి పన్ను వసూలు చేయడానికి అవకాశం ఉన్నదో మున్సిపల్ డిస్క్రిషన్ కింద తీసి మున్సిపల్ నుండి తీర్మానం చేసి ఏకగ్రీవం చేసి తై బజార్ అంగడి చిట్టి పన్ను రద్దు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు ఆదాయం సమకూరుస్తుంది ఆలోచించారు తప్ప నిరుపేద వర్గాలకు ఏ మేరకు తోడ్పడుతా అని ఆలోచన చేయాలి.ఒక వెయ్యి మందిని ఉదాహరణ తీసుకున్న సంవత్సరానికి లక్ష రూపాయలు తీసుకున్న పట్టణంలో రెండు మూడు వేల మంది ఉపాధి పొందుతున్నారు అన్నారు . తరువాత కాలంలో మరో ప్రభుత్వం అంగడి చిట్టి పన్ను మళ్లీ మొదలు పెట్టిన తదుపరి మళ్లీ నాకు అవకాశం రావడంతో అంగడి బజార్ చిట్టి పన్నుని తొలగించగలిగాను ఆనాటి నుండి ఈరోజు వరకు జగిత్యాలలో తై బజార్ అంగడి చిట్టి పన్ను లేదు అన్నారు . రాష్ట్రంలోనే తై బజార్ అంగడి చిట్టి పన్ను లేని ఏకైక మున్సిపల్ జగిత్యాల మున్సిపల్ అన్ని పట్టణాలకు జగిత్యాల మున్సిపల్ ఒక ఆదర్శం అన్నారు .ప్రజా జీవితం ఎవరికైనా ప్రజాభిప్రాయం బట్టి కొనసాగుతది నా జీవితంలో ఒక పది కార్యక్రమాలు ఆదర్శంగా చేశాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ అర్బన్ డే పురస్కరించుకొని వారికి లేక రాస్తున్న జగిత్యాల మున్సిపాలిటీ ఏ విధంగా అయితే నిరుపేదలకు అండగా నిలిచే విధంగా తై బజార్ అంగడి చిట్టి పన్ను పూర్తిస్థాయిలో రద్దు చేయడం జరిగిందో దీనిని ఆదర్శంగా తీసుకొని ఉదాహరణగా తీసుకొని రాష్ట్రంలో కూడా అన్ని మున్సిపాలిటీలలో వీధి వ్యాపారులకు సంబంధించి నిరుపేద వర్గాలకు ఎక్కడ లేని విధంగా అంగడి పన్ను చిట్టి పన్ను వసూలు నిలిపి వేయబడే విధంగా నిర్ణయం తీసుకుని ఆదర్శంగా నిలబడాలని గౌరవ ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది మహిళలకు ఆడిబిడ్డలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ ప్యాడి బోనస్ అమలు చేస్తుంది అన్నారు . బిజెపి చార్జ్ షీట్ వేస్తే నేను గాంధీభవన్ లో మీడియా సమావేశంలో అడిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నదని అన్నాను. ప్రతినిత్యం అనునిత్యం త్రాగునీరు అందిస్తున్న మున్సిపాలిటీ కేవలం జగిత్యాల మున్సిపాలిటీ జగిత్యాల నియోజకవర్గం ఒక ఎడ్యుకేషన్ హబ్ జేఎన్టీయూ కళాశాల వ్యవసాయ కళాశాల ఉమెన్స్ డిగ్రీ కళాశాల న్యాక్ శిక్షణ కేంద్రం ఒక ఎడ్యుకేషన్ హబ్ గా రూపొందింపబడే విధంగా ముందుకు వెళ్లడం జరిగింది అన్నారు . నాలుగు వేల ఇండ్ల నిర్మాణాల గురించి చర్చిస్తూ ఉంటాం కేవలం హైదరాబాద్ మినహా ఎక్కడ కూడా 4 వేల నిర్మాణాలు నిర్మించాలన్న తలంపు ఏ మున్సిపాలిటీ రాలే కేవలం ఒక జగిత్యాల్ కావలసిన స్థల సేకరణ 200 కోట్లతో స్థల సేకరణ చేయడం జరిగింది నాలుగు వేల ఇండ్లు మంజూరు పొందాం తదుపరి నాకు అదృష్టం కలిసి రాలేదు తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం తదుపరి ఈ నాలుగు వేల ఇండ్లు పూర్తి చేస్తే జీవన్ రెడ్డికి ఎక్కడ పేరు వస్తుందని అన్నింటిని నిలిపివేశారు. ఎవరైనా ఒక ఆలోచన నేను సొంత స్థలంలో 100 గజాలలో శాశ్వత ఇల్లు నిర్మాణం తలపెడితే బేస్మిట్ లెవెల్ లెంటల్ లెవెల్ నిలిచిపోయాయి వాటిని పూర్తిచేస్తే 8 సంవత్సరాల క్రితం నాలుగువేల ఇండ్ల నిర్మాణం అవుతుండే ది అన్నారు. ఈ అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాను నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి నిధులు సమకూర్చలని కోరాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గాజంగి నందయ్య కొత్తమోహన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత రాజేందర్ మైపాల్ చాంద్ పాషా రాజేష్ తదితరు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కమీషనర్ అభిషేక్ మొహంతి



(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు...నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్నిరకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ,క్రమశిక్షణ,సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు...ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవి,ఎస్సై ఆరోగ్యం ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థి..

**సుల్తానాబాద్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి ):**

రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో సత్తా చాటిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి. డిసెంబర్ 1, 2తేదీలలో కామారెడ్డి జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్




కృష్ణప్రియ విద్యార్థికి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించారు.ఈ సందర్భం గా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో రెండో బహుమతి సాధించడం అభినందనీయమని, విద్యార్థులు మా పాఠశాల లో వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రత్యేక శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,ఇక్బాల్,శివ,సతీష్,పాల్గొన్నారు.

## హాకీ విజేతలకు అభినందన



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):**

రాష్ట్రస్థాయి జూనియర్స్ హాకీ పోటీలో విజయ సాధించిన ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ దీక్షితుల శ్రీనివాస్ అభినందించారు. హుజురాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానం పొంది బంగారు పతకాలు సాధించింది. జిల్లా జట్టులో పాల్గొన్న పాఠశాల విద్యార్థినులు వడ్లూరి హారిక, ఏనుగుల రజిత లను అభినందించారు. హాకీ గ్రౌండ్ లేకపోయినా ఉన్న గ్రౌండ్ లోనే విద్యార్థులకు హాకీ నైపుణ్యం నేర్పిన వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ను కూడా అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి ):**

ఇటీవల అనారోగ్యంతో మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన ఎస్.కే. గౌస్ పాషా కుటుంబాన్ని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎస్.కే. గౌస్ పాషా కుటుంబాన్ని పరామర్శించి, 50కేజీల బియ్యం అందజేసినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం.రామచంద్ర రావు, బిసి సెల్ మండల అధ్యక్షుడు బండారి.సానందం, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి.చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ తొట్ల.మదనయ్య, నాయకులు పొట్ల.శ్రీనివాస్, గొర్రె.నరేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు అడ్డూరి.శ్రీకాంత్, గిరావేన.రాములు యాదవ్, అడ్డూరి.ప్రవీణ్, తాండ్ర.ప్రవీణ్, రామిల్ల.రాజేందర్, పులి.సాయి, గాజు.రఘుపతి, ఈర్ల.పవన్, అక్కపాక.రమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహించండి

**రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి ):**

దివ్యాంగులను ఔత్సాసిక రంగాల్లో ప్రోత్సహించాలనీ మండల విద్యాధికారి ఏ. కొమురయ్య విజ్ఞప్తి చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లిదండ్రులకు ఆహహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.కొమురయ్య మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను పోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించగలుగుతారన్నారు. వారిని నిరుత్సాహపరచకుండా వారిలో ప్రతిభను వెలికితియాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్నటువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు, అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు. అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చని ప్రపంచ మేధావులైన స్టీఫెన్ హాకింగ్, థామస్ లియో ఎడిసన్, హెడెన్ కిల్లర్ లాంటి ప్రముఖుల జీవితాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధరకాల సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యమంలో రత్నాపూర్ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయలతో చూస్తూ వారిని కూడా అన్నిరంగాలలో ముందుండెలా తీర్చవచ్చునని అన్నారు. తదనంతరము దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కో ఆర్డినేటర్ ఈ.రజిత, ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవ కరపత్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈనెల 14 నుండి 16 వరకు మూడు రోజులపాటు ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులందరూ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక పరివర్తన కలుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు, ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్, నిర్వాహకులు ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, ట్రస్మా ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తమ్మిడి కనకరాజు, కరస్పాండెంట్లు కునమల్ల దేవానంద్, కడారి రవికుమార్, నాగోతు వినోద్ కుమార్, నాగరాజు, కొండ గంగయ్య, కూర్మాచలం రత్నాకర్, ఒడ్నాల స్వప్న, మేడి శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగు మెలకువలపై రైతులకు శిక్షణ



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వరి పంట సాగు మెలకువలపై శిక్షణ ఇచ్చారు. ఎరువుల యాజమాన్యం పద్ధతులను వివరించారు. పురుగు మందులు వాడడం పైన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. వంశీకృష్ణ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):**

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం గుమ్లాపూర్ గ్రామంలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మాజీ జెడ్పీటీసీ దుంపల మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలపూరి శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి, వెల్మ రఘుపతి రెడ్డి, మండల మల్లేశం, రాములు, లక్ష్మారెడ్డి, రాజయ్య, కనుకయ్య, సత్తయ్య, ఐలేందేర్, అనిల్, వెంకటేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన తో రాష్ట్రం స్వర్ణమయం అవుతుంది

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

**సుల్తానాబాద్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి )**

ప్రజా పాలన తో రాష్ట్రం స్వర్ణమయంగా మారుతోందని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలనను కొనసాగిస్తున్నారని బడుగు బలహీన వర్గాల తో పాటు ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ 6 గారంటీలను అమలు పరచడంతో పాటు రాష్ట్రాన్ని స్వర్ణ మయం చేసేందుకు హైడ్రాయిలు సైతం ప్రవేశ పెట్టి రైతులకు రైతు భరోసా తో పాటు బోనస్ 500 రూపాయలను అందించి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది వేల ఉద్యోగాలను సైతం అందించి నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు కృషి చేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయ రమణారావు సహకారంతో పట్టణాన్ని సుందరీకారంగా తీర్చిద్దేందుకు అధునాతన రోడ్లతో పాటు మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరిచే దిశగా ప్రయాణించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ర్యాలీ పోలీస్ స్టేషన్ సమీపంలో నుండి నెహ్రూ విగ్రహం మీదుగా తెలంగాణ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ఈనెల 8 వరకు ప్రజా పాలనలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్, వార్డు ఆఫీసర్లు ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శనలో చొప్పదండి విద్యార్థికి బహుమతి



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**

జిల్లా స్థాయి 52వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలు కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నవంబర్ 29 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు మూడు రోజులు జరిగాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో "ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్" విభాగంలో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ఏ. శ్రవణ్ కుమార్ ప్రదర్శించిన మోడల్ కు ద్వితీయ బహుమతి లభించింది. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు టి. వీరేందర్ పర్యవేక్షణలో ఏ. శ్రావణ్ కుమార్ అనే విద్యార్థి సోలార్ పవర్ ను వినియోగించి వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలలో బ్యాటరీ రీప్లేసింగ్ కు సంబంధించిన మోడల్ ను తయారు చేశారు. విద్యార్థి ప్రదర్శించిన మోడల్ కు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి శ్రావణ్ కుమార్ ను, గైడ్ టీచర్ వీరెందర్ ను అభినందించారు.

## భవిత కేంద్రంలో సేవలు ఉపయోగించుకోవాలి



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**

భవిత కేంద్రంలో సేవలను దివ్యాంగ విద్యార్థులు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ 4వ తేదీ అంతర్జాతీయ దివ్యాంగుల రోజు సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రతి వారంలో ఒకరోజు స్పీచ్ తెరపి, ఫిజియోథెరపీ వైద్యులు సేవలందిస్తున్నారని, ఉపయోగించుకోవాలని కోరారు. భవిత కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఒక వృత్తిగా కాకుండా దివ్యాంగులకు సేవ చేస్తున్నట్టుగా భావిస్తూ కేంద్రాన్ని నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ప్రతి దివ్యాంగుడు సదరం సర్టిఫికెట్లు తీసుకోవాలని ఉపకార వేతనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వం ఇచ్చే అన్ని సదుపాయాలు అందుతాయని అన్నారు. ఉద్యోగాలు, ఉన్నత తరగతుల ప్రవేశాలకు రిజర్వేషన్ కూడా ఉంటుందని తెలియజేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ మానవ సేవ మాధవ సేవ అని దివ్యాంగులకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్ పద్మలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిడి కృష్ణ సి ఆర్ పి శ్రీనివాస్ సురేందర్ రమేష్ పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

**సుల్తానాబాద్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**

వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మానసిక వికలాంగుల పునరవాస కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ న్యాయవాదులతో కలిసి వికలాంగులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



# కనీస వేతన చట్టం అమలుకు కృషి

**పట్టభద్రులకు భాసటగా ఉంటా**

**గ్రంధాలయాలను బలోపేతం చేస్తా..**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ, కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్, భీర్ పూర్ మండలాల్లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవల అమలుతో పాటు, హెల్త్ కార్డులు జారికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్షిప్ బకాయిలు రాక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని.. వారికీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం నుండి ఇప్పించెందుకు కృషి చేస్తానాని అన్నారు. కేజీబీవి లలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు తమకు ఉద్యోగ భద్రత లేదని, వారు వాపోతున్నారని, వారికీ MTS అమలు తో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. విద్య రంగం నుండి వచ్చిన తనకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్టభద్రుల సమస్యల పై పూర్తిగా అవగాహనా ఉందని వారి సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని వేడుకొన్నారు. ఓటు నమోదు కు డిసెంబర్ 09వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్ట బద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

## ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం...

**★ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు..**

**★ ముదిమాణిక్యం గ్రామ శాఖ అధ్యక్షుడిగా జేరిపోతుల రమేష్ ఎన్నిక**



**చిగురుమామిడి డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**

ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని మరింత వృద్ధుతం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి దొబ్బల బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జేరిపోతుల రమేష్ ను, ఉపాధ్యక్షులుగా బోయిని సంతోష్ తోపాటు పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, జేరిపోతుల వెంకటస్వామి, కట్ల సుధాకర్, సదానందం, సురేష్, కుమార్, పోచయ్య, బాలయ్య, రాజ య్య, సంపత్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

**నివాళులు అర్పించిన రాజ్ కుమార్**

**చిగురు మామిడి డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు సంఘం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీరుగారి పోతున్న సమయాన స్వరాష్ట్ర సాధన కొరకై మండే అగ్నికనికై జై తెలంగాణ అంటూ నినాదిస్తూ యావత్ తెలంగాణను నిద్రలేపి అందరిలో పోరాట స్ఫూర్తిని నింపిన శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని, వర్ధంతి మరియు జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ప్రతి మండల కేంద్రంలో శ్రీకాంత్ చారి విగ్రహ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ తోపాటు ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, కార్యదర్శి కందుకూరి శ్రీనివాసచారి, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు పోలోజు సదాచారి, విశ్వబ్రాహ్మణ నాయకులు అనువోజు చిరంజీవి, వడ్లూరి నరేష్, చొప్పదండి అభిషేక్, పోలోజు కుమారస్వామి, చొప్పదండి శ్రీనివాస్ బహుజన నాయకులు కుతాడి కొమురయ్య, పెనుకుల తిరుపతి, నిలిగొండ కిషన్, గందె రాములు, కాశవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఆధ్వర్యంలో 2కే రన్, ర్యాలీ

**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అర్బన్ – డే ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు 2కె రన్, ర్యాలీ నిర్వహించారు. పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన కార్మికులను సన్మానించారు. చెత్త కుప్పలు శుభ్రం చేసి ముగ్గులు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, కమిషనర్ కె. నాగరాజు, వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య, దండే కృష్ణ, నలుమాచు రామకృష్ణ, గుంటి స్వరూప పాల్గొన్నారు.



# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తా

**–కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



*హుజురాబాద్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:*

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రణవ్ కు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ...దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. దివ్యాంగులకు రావలసిన హక్కులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు.స్థానికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అనంతరం దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాసు మాట్లాడుతూ.. పుట్టుకతో దివ్యాంగులే అయినా కానీ సకలాంగులకు ఏమాత్రం తీసుకొని విధంగా అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. సరికొత్త నైపుణ్యాలతో అనేక రంగాల్లో దివ్యాంగులు ప్రతిభ కనబరుస్తున్నారని ప్రభుత్వం గుర్తించి మరింత ప్రోత్సహించాలని కోరారు. వికలాంగులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించే విధంగా ప్రవర్తించకూడదని తోటి సోదరులుగా కుటుంబ సభ్యులుగా భావించాలన్నారు. వికలాంగులు కేవలం లోపాల కారణంగా తల్లిదండ్రులపై బంధువులపై ఇతరులపై ఆధారపడుతున్నారే తప్ప సకలాంగులతో అన్ని రంగాలలో దీటుగా నడుస్తున్నారని తెలిపారు. వికలాంగుల పట్ల చిన్న చూపు చూడడం తగదని వీలైతే వారికి చేయూతనిచ్చి వారి ప్రతిభను గుర్తించి వారి జీవనోపాధికి జీవనాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఎలాంటి పనులు చేసుకోలేక జీవనోపాధిని కల్పించుకోలేక కేవలం పింఛన్ మీదనే ఆధారపడి పింఛను వస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. అలాంటి వారికి పింఛన్లు సరైన సమయంలో రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉపకరణాలను అందించాలని, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, దివ్యాంగులు అయినందువల్ల కింది స్థాయిలో గల ఇండ్లను కేటాయించి వారిని ఆదుకోవాలని వేడుకున్నారు. చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు చదువు లేని వారికి పెన్షన్లు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఆరోగ్యారెంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లుగా దివ్యాంగులకు కూడా బస్సు పాసులు పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 6000 రూపాయల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మండల దివ్యాంగుల కమిటీ అధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు వలబోజు పరబ్రహ్మచారి, ఉపాధ్యక్షులు స్వప్న–రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్కూరి రవీందర్, కోశాధికారి మొగిలి, సహాయకార్యదర్శి రుద్రాల క్రాంతికుమార్, గోరేమియా, రాజిరెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్, భాస్కర్, లింగారెడ్డి, సంపత్, అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రియాజ్ అహ్మద్ అరెస్ట్ అప్రజాస్వామికం

**–ఏఐఎల్వి బ్రాంచ్ సెక్రటరీ బండారి క్రాంతి కిరణ్**

*రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):*

రియాజ్ అహ్మద్ అరెస్ట్ అప్రజాస్వామికమని ఏఐఎల్వి బ్రాంచ్ సెక్రటరీ బండారి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. గోదావరిఖనిలో అభివృద్ధి పేరిట కూల్చుతున్న దుకాణదారులకు మద్దతుగా శాంతియూతంగా నిరసన వ్యక్తం చేసిన హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ను అరెస్ట్ చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యం గణతంత్ర దేశంలో వాక్ స్వాతంత్రం కరువవుతుందనిపిస్తుందనీ, నేడు నీతి, నిజాయితీకి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే నిజమైన కార్మిక నాయకుడైన రియాజ్ అహ్మద్ అరెస్ట్ చేయడం భారత రాజ్యాంగంలో బావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. కార్మికుల కష్టాలను, ప్రజల కష్టాలను అందిపుచ్చుకొని పోరాటం చేసే నాయకులను అరెస్టు చేస్తే తప్పకుండా ఆ ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంటుందనీ, ప్రజా సమస్యలపై ఈరోజుల్లో పోరాడే వ్యక్తులేలేని నేటి సమాజంలో ఉన్న ఒక్కరిద్దరిని కూడా నిర్బంధించడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన రియాజ్ అహ్మద్ నీ వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ప్రజాస్వామ్యబద్ధం గా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామన్నారు. వెంటనే రియాజ్ అహ్మద్ నీ విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిందిగా చట్ట సంరక్షకులను కోరుతున్నట్లు పేరొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



*ముత్తారం డిసెంబరు, 3 (ప్రజాజ్యోతి)*

మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బియ్యని రాజబాబు తండ్రి బియ్యని ఎల్లం మరణించగా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎల్లం పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ..ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ సోషల్ మీడియా మండలం ఇంచార్జ్ కోల విజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దు

**–హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్**



*హుజురాబాద్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:*

విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లకు హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్ సూచించారు. మంగళవారం హుజరాబాద్ లో విధుల నిర్వహణపై కానిస్టేబుళ్ళకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన ధ్రువీకరణ పత్రాల తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కమల, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

**–నిరుద్యోగులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం.**

**–రైతులకు అండగా ఉంటామని రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ తో స్పష్టం.**

**–ఏడాదిలో ప్రజలకు వారధిగా కాంగ్రెస్ ప్రభుత్వం.**

**–కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



*హుజురాబాద్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:*

ఈ నెల 4వ తేదిన పెద్దపల్లి జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు, రైతులు, కార్మికులు, ప్రజ లు, అ భిమానులు అ ధిక సంఖ్య లో పాల్గొని సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాం గ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభు త్వం బాసటగా నిలిచిందని, ప్రభుత్వం వచ్చిన ఎనమిది నెలల్లోనే సుమారు యాభై వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని పదేళ్లు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. గడిచిన ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని, దేశంలో ఏ రాష్ట్రం చేయనట్టుగా 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, రైతుల మీద ప్రేమతో 54వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని వరి వేస్తే ఉరి అనే దాని నుండి సన్నపంట వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చే స్థితికి వచ్చామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. అన్ని రకాల వర్గాలను సంతృప్తి పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## రైతు కండ్లల్లో వెల్లువిరిసిన ఆనందం

**–రూపాయలు 2లక్షల, 30వేల బోనస్ డబ్బు రైతు ఖాతాలోకి జామ**

*రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):*



2లక్షల, 30వేల రూపాయల బోనస్ డబ్బులు రైతు ఖాతాలోకి జామకావడంతో రైతు కండ్లల్లో ఆనందం వెల్లువిరిసింది. రామగిరి మండలంలోని రామయ్యపల్లి గ్రామంలోని రైతు బావు సది సాగు చేసి పండించిన 25 ఎకారల సన్న వడ్లుకు 3లక్షల, 75 వేల రూపాయలు బోనస్ లభించగా, 2లక్షల, 30వేల రూపాయలు మంగళవారం రైతు బ్యాంకు ఖాతాలో జామ కావడం జరిగింది. అదే విధంగా అదే గ్రామానికి చెందిన శెంకెషి మల్లయ్యకు మూడు లక్షల బోనస్ బ్యాంక్ ఖాతాలో జామకావడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఇంత చక్కటి పథకాన్ని మంత్రి శ్రీధర్ బాబు రూపొందించి రైతు సంక్షేమానికి కృషి చేశారానీ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతుంటే, బీఆర్ఎస్ నాయకుల్లో గుండెల్లో పిడుగులు పడుతున్నట్లుందనీ మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. కాళేశ్వరం లేకపోయినా, చుక్క నీరు రాకపోయినా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో కట్టిన ప్రాజెక్టుల ద్వారా నీళ్లిచ్చి 66 లక్షల ఎకరాల్లో 1 కోటి 50లక్షల వరి ధాన్యం తెలంగాణ రైతులు పండించారన్నారు. బుధవారం పేట్ మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టకుందనడానికి నిదర్శనంగా, క్వింటలూకి రూ..500 బోనాస్ డబ్బులు రైతు ఖాతాలోకి జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేడ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బావు.రాయమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బావు.కత్తెరసాల, పుదారి.శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లి.శ్రీనివాస్ గౌడ్, ఆడెపు.శంకర్, కచ్చకాయల.కిష్టమూర్తి, ఆరెల్లి.మహేందర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన రాష్ట్ర స్థాయికి విద్యార్థి ఎంపిక

*చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):*

రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థి గౌతమ్ (9వ తరగతి) ఎంపికైనట్లు రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. గౌతమ్ (9వ తరగతి), శరణ్య (10వ తరగతి) ప్రదర్శనలో పాల్గొనగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గౌతం ఎంపికయ్యారని పేర్కొన్నారు. గౌతమ్ రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, ముక్తి ప్రసాద్ అభినందించారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి ): మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పలువురు మిత్రులు తోటి డ్రైవర్లు అందజేశారు. మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు అరెల్లి సతీష్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.నిరుపేద కుటుంబమైన సతీష్ కుటుంబానికి కన్నాల గ్రామానికి చెందిన అతని మిత్రులు 21000 వేల రూపాయలు మరియు సి పై కంపెనీ అతని తోటి డ్రైవర్లు 50వేల రూపాయలు జమ చేసి సతీష్ కూతురు నిత్యశ్రీ కి మంథని పోస్ట్ ఆఫీస్ లో మొత్తం 71 వేల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. జమ చేసిన డిపాజిట్ పత్రాలను పెద్దపెల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముసుకుల సురేందర్ రెడ్డి మరియు పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయం మాజీ డైరెక్టర్ గుడిసె గట్టయ్య యాదవ్.కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి తోకల మల్లేష్.డిపాజిట్ చేసిన పత్రాలను అతని భార్య అయిన నందినికి ఈరోజు అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు అతని మిత్రులకు మరియు అతని తోటి డ్రైవర్లకు డిపాజిట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి రూ. 82 కోట్లు మంజూరు

### –జీఓ విడుదల చేసిన ప్రభుత్వం



రామగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి ): పెద్దపల్లి పట్టణంలో బైపాస్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సిఎం రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు ప్రత్యేక కృషితో బైపాస్ రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించిం ది. ఈమేరకు జీఓ నెం.912 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట నుండి పెద్దకల్వల మీదు గా బైపాస్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బైపాస్ పూర్తయితే పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ తక్కువ కానుంది. ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి.

## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు..



చిగురుమామిడి డిసెంబర్ 03(ప్రజాజ్యోతి ) :రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదిమాణిక్యం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15 840క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు డీసీఎంఎస్ సెంటర్ ఇన్చార్జి చీల లక్ష్మారెడ్డి తెలిపారు.మంగళవారం వారు కొనుగోలు సెంటర్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ కొనుగోలు సెంటర్ విజయవంతంగా నడిచేందుకు సహకరించిన రైతులకు, హమాలీలకు, అధికారులకు లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావడంతో,ధాన్యం తూకంలో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు.960క్వింటల్లా సన్న వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసినట్లు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని దాదాపు 3వందల మంది రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని సేకరించామని, దాదాపు 2వందల మంది రైతులకు ధాన్యం విక్రయించిన డబ్బులను రైతుల అకౌంట్లో ప్రభుత్వం వేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు విక్రయించిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,గతంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు పడేవారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఈ సమావేశంలో సెంటర్ సిబ్బంది కోనేటి రాజు, స్వాతి,ఉన్నారు.

# అల్ఫోర్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్

### అభినందించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్, డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి ) స్థానిక కరీంనగర్ అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్సెస్ లో ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తున్న బాలసాని శ్రీనిత, మొయినాబాద్ మండల పరిధిలోని హిమయత్ నగర్ గ్రామ సమీపాన గల చైతన్య డిమ్ టూ బీ యూనివర్శిటి కళాశాలలో గణితశాస్త్ర విభాగములో కంప్యూటేషనల్ ట్రీట్మెంట్,డైనమిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఇన్ మైక్రోపోలార్ ఫ్లూయిడ్ ఫ్లో అనే అంశంపై ఆచార్య సుందర్రాం, ఎండీ. శంషోద్దీన్ల పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు.దీనికి గాను డాక్టరేట్ ను చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారిణి సాత్వికరెడ్డి అందజేసారు. దీనిని పురష్కరించుకొని అల్ఫోర్స్ అభినందన సభ ఏర్పాటు చేయడమైనది.శ్రీనిత అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తూ కూడ డాక్టరేట్ సాధించడం కొరకు అహర్నిషలు కృషి చేసి డాక్టరేట్ సాధించిన బాలసాని శ్రీనితను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూన్నానని అన్నారు. ఇంక జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని మన. స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ లో పనిచేసే అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# థాయిలాండ్ లో తప్పిపోయిన: ఇద్దరు తెలంగాణ వాసులు

### భర్తల ఆచూకీ కోసం భార్యల వినతి







జగిత్యాల బ్యూరో డిసెంబర్ 03 ప్రజా జ్యోతి: ఒక ఎజెంటుకు రూ.2 లక్షల చొప్పున చెల్లించి విజిట్ వీసా పై ఉద్యోగం కోసం థాయిలాండ్ కు వెళ్లిన ఇద్దరు తెలంగాణ వాసులు అక్కడ తప్పిపోయిన సంఘటన పై మంగళవారం హైదరాబాద్ లోని ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.నిజామాబాద్ జిల్లా షెట్పల్లి కి చెందిన శనిగరపు అరవింద్,జగిత్యాల జిల్లా ఆత్మకూరు కు చెందిన కొండ సాగర్ నవంబర్ 11న ముంబయి నుంచి బ్యాంకాక్ కు వెళ్లారని 21 నుంచి అందుబాటులో లేకుండా పోయారని అరవింద్ భార్య జల, సాగర్ భార్య కాశమ్మ వారి వెంట కాంగ్రేస్ ఎన్నారై సెల్ నాయకులు డా. బిఎం వినోద్ కుమార్, మంద భీం రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు ఉన్నారు. థాయి లాండ్ లో తప్పిపోయిన ఇద్దరి ఆచూకీ తెలుసుకోవాలని, ఏజెంట్ పై పోలీసు కేసు నమోదు చేయాలని వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# బాధిత మహిళలు భరోసా సెంటర్ సేవలు వినియోగించుకోవాలి

### బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి

### భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో,డిసెంబర్ 03 ప్రజా జ్యోతి బాధిత మహిళలు చిన్నారులు భరోసా సేవలు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ కేద్రంలోని భరోసా సెంటర్ ని సందర్శించి లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకొని,భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు,పరిసరాలను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...పోలీస్ శాఖ మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందని అన్నారు. మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చర్యలు తప్పవు అన్నారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని,లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిందంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని, జిల్లాలో ఎక్కడైనా పోక్సో మరియు అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు.పోక్సో మరియు అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషిచేయాలని తెలిపారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు,మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.ఎస్పీ వెంట సీసీ రంజిత్ రెడ్డి, భరోసా సిబ్బంది ఉన్నారు.

## కాలుష్యం నియంత్రణకు తోడ్పడాలి



సుల్తానాబాద్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ) కాలుష్యం నియంత్రణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ రోజా అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీల వద్ద వాయు కాలుష్యం నీటి కాలుష్యం పొగ తాగటం వాయు కాలుష్యం వల్ల వచ్చే వ్యాధుల పట్ల కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కాలుష్యం వల్ల అనేక రోగాల బారిన కార్మికులు పడుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలుష్యం వల్ల శ్వాస కోస వ్యాధులతో పాటు దగ్గు ఆస్తమా లాంటి రోగాలు వస్తాయని ప్రతిరోజు తప్పనిసరిగా కార్మికులు బెల్లం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామాలలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, ఏఎన్ఎం కవిత, ఆశ లావణ్య సహా పలువురు పాల్గొన్నారు

# వరి కలుపు నిర్వహణ గురించి రైతుల కు అవగాహన కల్పించిన విద్యార్థులు





**జమ్మికుంట,డిసెంబర్ 03,ప్రజాజ్యోతి:**

మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్యార్థులు మూడు నెలల రూరల్ అవేర్ నెస్ వర్క్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా మంగళవారం ఆబాది జమ్మికుంటలో రైతు ఎగిత రవీందర్ పోలంలో వరి కలుపు నిర్వహణ గురించి వివరించారు.విద్యార్థులు మాట్లాడు తూ పచ్చి ఎరువు గాకలో ట్రోపిస్ ని ఉపయోగించడం వల్ల కలుపు మొక్క మారి లియా క్వాడ్రిఫోలియా పెరుగుదలను తనిఖీ చేస్తుందని హెక్టారుకు 25 బుట్టలు కొబ్బరి పీచు పెరికార్ప్ వేయడం ద్వారా కలుపును కొంతవరకు నియంత్రిస్తుంది. ఇది కలుపు పెరుగుదలను నిరోధించే టానిన్ లాంటి పదార్థాలను విడుదల చేస్తుందన్నారు.భూమిని సిద్ధం చేస్తున్నప్పుడు, స్ట్రైక్నోస్ నక్స్-వోమికా (విష గింజ) యొక్క ఆకులు , చిన్న కొమ్మలను తెచ్చి వాటిని మట్టిలో కలపడం వల్ల అది కలుపు మొక్కలను అణిచివేసేందుకు సహాయపడుతుంది. విత్తడానికి ముందు, కలుపు విత్తనాలను వేరు చేయడానికి వరి విత్తనాలను జల్లెడ పట్టాలని.చాలా కలుపు గింజలు వరి గింజల కంటే చిన్నవి కాబట్టి, వాటిని జల్లెడలలో వడపోత చేయొచ్చు.సాధారణ ఉప్పును ఉపయోగించి వరిలో కలుపు నివారణ. ప్రధాన కలుపు మొక్కలను నియంత్రించడానికి సాధారణ ఉప్పును నీటిలో కరిగించి వరి పొలాల్లో పిచికారీ చేస్తారు. కలుపు మొక్కలను నియంత్రించడంలో 60% ప్రభావితంగా పనిచేస్తుంది అని తెలిపారు..

# బిజెపి పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు కృషి చేయలి

**కోరుట్ల డిసెంబర్ 03 ప్రజాజ్యోతి**

బిజెపి పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు కృషి చెయలనీ రాచకొండ యాదగిరి బాబు అన్నారు.మంగళవారం రోజున కోరుట్ల పట్టణంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో శక్తికేంద్ర ఇంచార్జ్ లతో మాజీ ప్రజాప్రతినిధులతో నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి టౌన్ ఇంచార్జ్ రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ పట్టణం లోని అన్ని కమిటీలు శక్తీకేంద్ర ఇంఛార్జ్ లు బూత్ అధ్యక్షుడు కమిటీలు పార్టీ సూచించిన నియమ నిబంధనలకనుగుణంగా ఇచ్చిన సమయం లోపు అన్ని కమిటీలు ఏర్పాటు చేసి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ లు పట్టణ,జిల్లా బీజేపీ పదాధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# విద్యోదయ విద్యాసంస్థల రామస్వామి కి నివాళి

## విద్యారంగంలో ఆయన సేవలు మరువలేనివి..

## కుటుంబ సభ్యులకు వొడితల ప్రణవ్ పరామర్శ

**జమ్మికుంట, డిసెంబర్03,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మండల మాజీ ఎంపీపీ,విద్యోదయ విద్యాసంస్థల అధినేత ఏభూషి రామస్వామి సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం వారి నివాసానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై రామస్వామి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రాజకీయాల్లో,విద్యాసంస్థల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు.ఈ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండి ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి డాక్టర్లని ఇంజనీర్లని వివిధ రంగాలలో వ్యాపారస్తులను



తయారు చేసి, వారికి బంగారు భవిష్యత్తును అందించాలని వారి మృతి ఈ ప్రాంత విద్యార్థులకు తీరని లోటని బాధతప్త హృదయంతో నివాళులర్పించారు.

# మున్సిపల్ అధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**కోరుట్ల ,డిసెంబర్ 03 ప్రజాజ్యోతి**

కోరుట్ల మున్సిపల్ అధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో భాగంగా పట్టణములో ప్రత్యేక శానిటేషన్ పారిశుధ్య పనుల చేశారు.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సాయిరాంపుర కాలనీలోని చిల్డ్రన్ పార్క్ లో పట్టణములోని వికలాంగులతో మూడవ వార్డు సభ్యులు, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సమావేశం ఏర్పాటు చేసి వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కార్యాలయము నుండి కార్గిల్ చౌరస్తా వరకు మున్సిపల్ అధికారులు పాలక సభ్యులు,మెప్మా సిబ్బంది,కార్యాలయ సిబ్బందితో ర్యాలీ చేపట్టారు.బ్యాంకు లింకేజ్, శ్రీనిధి లబ్ధిదారులకు రెండు కోట్ల పది లక్షల రూపాయల చెక్కును చైర్ పర్సన్ అన్నం లావణ్య పంపిణి చేశారు.మహిళ స్వశక్తి భవన్ లో సాంస్కృతిక భరత నాట్యం మ జానపద గేయాలు పలు కార్యక్ర





మాలు,అల్లమయ్య గుట్ట ఏరియాలో యుపిహేచ్ సి అమృత్ -2.0 కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు.పారిశుధ్య కార్మికులతో ఉత్తమ పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి ప్రశంస పత్రలు అందించి పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య శాఖ సిబ్బందిచె పలు హెల్త్ చెకప్ చేశారు.కోరుట్ల మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు పిపీ కిట్స్, సబ్బులు ,కొబ్బరి నూనె,యునిఫామ్ బట్టలు సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ ఫాల్గున్ కుమార్,చైర్ పర్సన్ అన్నం లావణ్య కమీషనర్ తో పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,గౌరవ కౌన్సిలర్స్ , ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,మెప్మ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు



**హుజురాబాద్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి :**

తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి 14వ వర్ధంతి వేడుకలను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలను ఉద్యమ పార్టీ అని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శ్రీకాంత్ చారి పాత్ర చాలా కీలకమైందని అన్నారు. శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం వల్లే తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, పల్కాల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, మార్థ రవీందర్, పాక సతీష్, చందుపట్ల జనార్దన్, వేల్పుల ప్రభాకర్, ఆలేటి రవీందర్, రావుల వేణు, కాలకోటి శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సింహా రెడ్డి, ఆకునూరి అచ్యుత్, సందెల వెంకన్న, తాళ్లపెల్లి అమరేందర్, తునికి సమ్మయ్య, తీప్పారపు భువనచంద్ర, కండె తిరుపతి, పసుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు మార్గాన్ని అనుసరిస్తే భవిష్యత్తు శూన్యం



**చొప్పదండి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):**

యువత చెడు మార్గాన్ని అనుసరిస్తే ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ చెప్పారు. జవహర్ నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దని ఉద్బోధించారు. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇటీవల కాలంలో మహిళలే ఎక్కువగా డ్రగ్స్ సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ దృష్టికి వచ్చిందని, తప్పు చేస్తే చట్టం ఎవరినైనా శిక్షిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.మంగతాయారు, ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ యేబూషి రామస్వామి నివాళులు అర్పించిన పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, నవంబర్04,ప్రజాజ్యోతి:**



జమ్మికుంట మాజీ ఎంపీపీ, విద్యోదయ విద్యాసంస్థల చైర్మన్ యేబూషి రామస్వామి సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వారి పార్థివదేహానికి నివాళులర్పించి,అంత్యక్రియల్లో రామస్వామి పాడే మోసారు...ఆయన కుటుంబసభ్యులను కలిసి ఓదార్చుతూ, వారికి అండగా నిలిచారు..ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ యేబూషి రామస్వామి ప్రజా సేవలో అచంచలమైన కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, విద్యారంగంలో కూడా ఎంతో కష్టపడి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుని అందించి డాక్టర్లని ఇంజనీర్లని రాజకీయ నాయకులని వ్యాపారవేత్తలని తయారు చేసి నేడు వారు మృతి చెందడం జమ్మికుంట ప్రజానీకానికి తీరని లోటని పేర్కొన్నారు... వారి వెంట టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు..

## హోంగార్డు రాజయ్యకు ఆత్మీయ వీడ్కోలు



కరీంనగర్ క్రైం,డిసెంబర్ 03,ప్రజాజ్యోతి

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో 30 సంవత్సరాలు హోంగార్డుగా విధులు నిర్వర్తించిఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్. రాజయ్యను మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూలమాల వేసి శాలువాతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో లాఅండ్ ఆర్డర్,ట్రాఫిక్ నియంత్రణ,బ్లూకోర్టు,పెట్రోలు,కారుడ్రైవర్లు,కార్యాలయాల భద్రత,రాత్రి గస్తీ,బందోబస్తులలో హోంగార్డుల పాత్ర కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్,హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పెద్దపల్లి బహిరంగ సభను విజయవంతం చేయండి

### ఇల్లందకుంట మండలంలోని యువత కు పిలుపు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు



ఇల్లందకుంట, డిసెంబర్03, ప్రజాజ్యోతి:

పెద్దపల్లి జిల్లాలో బుధవారం మధ్యాహ్నం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు,రైతులు,కార్మికులు,ప్రజలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంగిలే రామారావు యువతను,కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని,ప్రభుత్వం వచ్చిన ఎనమిది నెలల్లోనే సుమారు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.. ఇల్లందకుంట మండలంలోని యువత కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి రేవంత్ రెడ్డి తలపెట్టిన సభను విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి

### నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ACS రాజు



జగిత్యాల టౌన్, డిసెంబర్ 3 ప్రజా జ్యోతి

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాజేంద్ర ప్రసాద్ జయంతి సందర్భంగా వా రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో శాశ్వతమైన ముద్ర వేసే జాతీయ నాయకుడు చాలా అరుదుగా వస్తారు. అతను దాని ప్రజల విధిని రూపొందించడానికి దేశం యొక్క వర్తమానాన్ని రూపొందిస్తాడు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అలాంటి వారిలో ఒకరు.భారత రాష్ట్రపతిగా ఎన్నికై, స్వాతంత్ర్యం వచ్చినవేళ,రెండుసార్లు అత్యున్నత పదవిని అలంకరించిన ఏకైక వ్యక్తి. సాహసోపేతమైన స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు అని అన్నారు.ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, వేముల దేవారజం, రామచంద్రం, చిట్ల గంగాధర్, ప్రసాద్ రావు, బొందుకురి శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం , కొత్తకొండ బలన్నా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షుడిగా గంగుల శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నిక



జగిత్యాల అర్బన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:

జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యుల సర్వసభ్య సమావేశం జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకనంద స్టేడియంలో హాల్లో జరిగిన సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా గంగుల శ్రీధర్ ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన శ్రీధర్ ను సంఘ సభ్యులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .జిల్లా అధ్యక్షులు గంగుల శ్రీధర్ మాట్లాడుతూ నా చిన్నతనం నుండి క్రీడలపట్ల అవగాహనతో క్రీడల్లో రాణించాలని ప్రత్యేక విద్యార్థిని కోరుకునే వాడిని ఈ అవకాశం వలన నాకు జిల్లా అధ్యక్షునిగా సంఘ సభ్యులు పెద్ద బాధ్యతగా ఇవ్వడం వలన నాకు ఇంకా బాధ్యత పెరిగిందని. నేను సంఘం కొరకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని క్రీడాకారులకు క్రీడా ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు వలన మన అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీల వలన మన సంఘం కు మంచి గుర్తింపు లభించిందని ఈ పేరును ఎల్లవేళలా మనము కాపాడుకుంటూ సంఘము కొరకు అందరం కలిసికట్టుగా కృషి చేయవలసిందిగా సంఘ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ఉపాధ్యక్షులు ఈ అంజయ్య. జి. రాందాస్. రమేష్ జాయింట్ సెక్రెటరీ ఎల్. జ్యోతి. కోశాధికారి బి. కొమురయ్య సంఘ సభ్యులు ప్రశాంత్ అశోక్ మరి పెల్లి కార్తిక్. రవళి నీరెళ్ళ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6 నుంచి 7 వరకు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

జగిత్యాల బ్యూరో డిసెంబర్ 03 ప్రజా జ్యోతి

ఈ నెల 6వ తేది నుంచి 7వ తేది వరకు జిల్లా స్థాయి సైన్స్, ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి కె రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యా పరి శోధన, శిక్షణ మండలి ఆదేశానుసారం జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ జగిత్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాకు 2023-24కు సంబంధించి 65 మంది విద్యార్థులకు ఇన్స్పైర్ అవార్డ్స్ ఎంపిక కాబడి డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ వారు ఎంపిక చేసిన 65 మంది విద్యార్థుల సైన్స్ ఎక్సిబిట్ల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.దీనితోపాటు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కోసం అన్ని యాజమాన్య పాఠశాల లు వారి విద్యార్థుల వినూత్న ఆలోచనలు 6,7,8వ తరగతుల విద్యార్థులు జూనియర్ విభాగంలో, 9,10వ తరగతుల విద్యార్థులు సీనియర్ విభాగంలో వివిధ ఉప అంశాల్లో గూగుల్ ఫారం లో సమర్పించిన వారు తమ ఎక్సిబిట్స్ తో పాల్గొనున్నట్లు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్శించే విద్యార్థులు మొదటిరోజు మధ్యాహ్నం కోరుట్ల,మెట్పల్లి భీమారం,ఇబ్రహీంపట్నం,కథలాపూర్,మేడిపల్లి, మల్లాపూర్,వెల్గటూర్ ఎండపల్లి ,కొడిమ్యాల మండలాలు రెండవరోజు ఉదయం బీర్పూర్,బుగ్గారం ధర్మపురి,గొల్లపల్లి,జగిత్యాల అర్బన్ మరియు రూరల్ ,మల్యాల్,రాయికల్,సారంగాపూర్,పెగడపల్లి మండలాల విద్యార్థులు ప్రదర్శనను సందేశించవచ్చని జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము తెలిపారు, ఇతర వివ రాల కోసం జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ ను సంప్రదించాలన్నారు.

## క్రీడాకారిణికి ఎమ్మెల్యే సన్మానం

★ ఆర్థిక సహాయం



కొడిమ్యాల,డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి ):

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇంటర్ చదువుతున్న గంగారాం తండ గ్రామానికి చెందిన బుక్య గంగోత్రి ఈ నెల ఏడవ తారీకు నుండి మూడు రోజుల పాటు హర్యానా లో జరగనున్న అండర్ – 19 జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా మంగళవారం రోజున స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర క్యాంపు కార్యాలయంలో క్రీడాకారిణికి సన్మానం చేశారు.ఆయన సూచన మేరకు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు గంగోత్రి నీ అభినందించారు.ఈ కార్యక్రమంలో పిడి అనూప్ రెడ్డి,శ్రీధర్ నాయకులు వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు



జగిత్యాల టౌన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:


జగిత్యాల జిల్లా లోని నూకపెల్లి గ్రామం అర్బన్ కాలనీ లో గల శ్రీ సరస్వతి దేవి ఆలయం లో అమ్మవారి జన్మ నక్షత్రం అయిన మూల నక్షత్రం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు తదుపరి భక్తులచే హోమం నిర్వహించారు పూజలు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు విచ్చేసినటు వంటి భక్తులకు అన్నదానం కూడా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకుల తో పాటు సరస్వతిమాత ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు భారీగా పాల్గొని కార్యక్రమంలని విజయవంతం చేసారు.

## డి జే సౌండ్ లలా శబ్దాన్ని వెలువరుస్తున్న ద్విచక్ర వాహనాలు

### ఇబ్బందులు పడుతున్న ప్రజలు

జగిత్యాల అర్బన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:

అధిక మొత్తములో శబ్దాన్ని వెలువరుస్తూ రోడ్లపై మరియు పాఠశాల ల వద్ద కాలేజి ల వద్ద తీరుగుతూ పిల్లలను ప్రజలను భయం బ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు వాపోతున్నారు జగిత్యాల పట్టణంలో బుల్లెట్ నరిపేవారు కంపెనీ వారు ఇచ్చిన సైలేన్సర్ల ను తొలగించి ఎక్కువ శబ్దాన్ని వెలువరించే సైలెన్సర్లను బిగించుకొని రోడ్ల పైకి వచ్చి దీపావళి టపాకులు పేల్చినట్టుగా శబ్దాలను వెలువరిస్తూ పట్టణాలలో తీరుగుతూ బయ బ్రాంతులకు గురి చేస్తున్నారు ఈ సైలెన్సర్లు 10 వేల నుండి 20 వేల వరకు ఖర్చు చేసుకుంటూ బిగించుకొని తిరుగుతున్నారు అ లాగే మైనర్ పిల్లలు ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుంట తీరుగుతున్నారు అని ప్ర జలు వాపోతున్నారు ఇలాంటివి జరగకుండా రవాణా శాఖ అధికారులు మరి యు పోలీస్ యంత్రాంగం పాటించుకొని వారికి వారి తల్లిదండ్రులకు councling ఇచ్చి అలాంటి వాహనాలను సీజ్ చెయాలి అని పలువురు వేడుకుంటున్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:**








కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగాపట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన లలితా మాత సారీ సెంటర్ ను,41వ వార్డు లో గాయత్రి విశ్వ కర్మ భవనం లో వసుధ పూజా స్టోర్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంగడి బజార్ కూరగాయల మార్కెట్లో పట్టణ ప్రగతి నిధులు 30లక్షలతో నిర్మించిన 21 స్టాల్స్ ను ప్రారంభించారు.అంగడి బజార్ నుండి దేవిశ్రీ గార్డెన్ వరకు ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నా రు దేవి శ్రీ గార్డెన్స్ లో 164 మహిళా పొదుపు సంఘాలకు 2 కోట్ల 18 లక్షల బ్యాంకు లింకేజీచెక్కులనుపంపిణీచేశారు చిరు వ్యాపారులకు 25 లక్షల స్ట్రీట్ వేండర్ చెక్కులనుపంపిణీచేశారు 13మహిళా సంఘాలకు మరియు 63 మంది లబ్ధిదారులకు 3కోట్ల 20 లక్షల ఇందిరా మహిళా శక్తి చెక్కులను పంపిణీ చేశారు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు, సబ్బులు, సేఫ్టీ కిట్స్ అందజేశారు ఉత్తమ పారిశుద్ధ కార్మికులకు అవార్డు అందజేసి శాలువాతోసన్మానించారు.ఇందిరామహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు 9లక్షల ప్రోసీడింగ్ కాపీనీ లబ్ధిదారుకు దజేశారు.TPCC స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్ గారితో కలిసి మున్సిపల్ మేప్మ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలిం చా రు. మున్సిపల్ కార్మికుల తో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో TPCC స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు పం బాల రామ్ కుమార్ ,కప్పల శ్రీకాంత్, అనుమళ్ళ కృష్ణ హరి,క్యాధసు నవీన్, బొడ్ల జగదీష్,పిట్టధర్మరాజు,పద్మావతి పవన్,జయశ్రీ,కోలగాని ప్రేమలతసత్యం ,అల్లే గంగసాగర్,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్,మేప్మా AO శ్రీనివాస్,నాయకులు రవీందర్ రావు , ఓద్ది రామ్మోహన్రావు దాసరి ప్రవీణ్, రంగు మహేష్, గట్టు రాజు ,శ్రీనివాస్, శ్రీరామ్ బిక్షపతి, శంకే మహేష్,టీఎం సీ రజిత,కౌన్సిలర్లు, నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## విజయోత్సవ ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

## ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు సన్మానం.

## మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్.

**జమ్మికుంట, డిసెంబర్ 3,ప్రజాజ్యోతి:**



జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్‌హాల్ లో మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో జమ్మికుంట, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సంబంధించిన వైద్యులతో పాటు ఐఎంఏ వైద్యులు పాల్గొని మున్సిపల్ కార్మికులకు పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ మున్సిపల్ జాయిన్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఆరోగ్యవంతంగా ఉంటేనే పట్టణము పరిశుభ్రంగా ఉంటుందని, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు అవసరమైన మందులను వాడాలని సూచించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరానికి హాజరైన డాక్టర్లను మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## విజయోత్సవ ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్,కమిషనర్,

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం నుండి సువర్ణ ఫంక్షన్ హాల్ వరకు మున్సిపల్ కార్మికులతో విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కమిషనర్ ఎండి ఆయాజ్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. అనంతరం సువర్ణ ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన విజేత సభలో ముఖ్యఅతిథిగా జిల్లా మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు వైస్ చైర్మన్ స్వప్న కోటి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ అన్నిరకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని పాలకవర్గం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 30 వార్డులలో ఉన్న ప్రజల సమస్యలను తీర్చడంలో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా జమ్మికుంట ప్రాంతాన్ని పచ్చదనంతో ఉండేలా వేలసంఖ్యలో మొక్కలు నాటామని ప్రతినిత్యం వాటి కావలసిన నీటిని సైతం అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. స్వచ్ఛ మున్సిపాలిటీ గా జమ్మికుంటకు మంచి పేరు వచ్చేలా ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణాన్ని రాష్ట్రంలోనే పరిశుభ్రత గల మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ప్రజల సహకారంతోనే మొదటి ర్యాంకు వచ్చేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. అనంతరం మున్సిపల్ లో అత్యుత్తమ సేవలందించిన 27మంది కార్మికులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మున్సిపల్ కార్మికులకు 20 లక్షల ఇన్సూరెన్స్ లు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలందరూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్ కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ తో పాటు ఐఎంఏ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

